ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

రాయపోల్ జూన్ 23. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ భూమి పూజ, గ్రామకమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేయాలని, నవ సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని అన్నారు. జులై 7న ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునేలా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో.. సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రాజు, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి రాములు, మండలాధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి మల్లేశం నర్సింహులు అధికార ప్రతినిధి ప్రశాంత్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, తుడుం ప్రకాష్, రాయపోల్ ఎమ్మార్పీఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి దయ్యాల నరేష్, సలహాదారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీవాణి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్23: జాతీయ సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు సిద్దిపేట జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ క్రీడాకారిణి, ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన జి.శ్రీవాణి ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం సోమవారం తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. గుజరాత్‌లో త్వరలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో స్టేట్ టీం గోల్‌కీపర్‌గా శ్రీవాణి సత్తా చాటనుందని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీవాణిని సిద్దిపేట జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్‌గుప్తా, చైర్మన్ బొడిగం శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ క్రీడాకారులు, స్నేహితులు అభినందించారు.

సర్కారు బడులను కాపాడుకోవాలి

ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 23: కార్పోరేట్ నుంచి సర్కార్ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ధూళిమిట్ట కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటిగల్ పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. గ్రామానికి చెందిన చెప్యాల నర్సింహులుగౌడ్ తన సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయిస్తున్నారు. శ్రీనివాస్ అతని మిత్రులు పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, టై, బెల్ట్‌లు అందించేందుకు ధరవాత్ రాజు, ధరావత్ నరేశ్ ముందుకు వచ్చారు. కె.శ్రీనివాస్, పొన్నం రాజు, పాకాల హరి భూషణ్, దాసారం రాజు ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఉపాధ్యాయులు బైరగోని మురళి, రాజ్యలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విత్తనమార్పిడితో అధిక దిగుబడులు

సమావేశంలో పాల్గొన్న రైతులు

వర్గల్,జూన్ 23: రైతులు విత్తనమార్పిడికి అలవాటు పడాలని ఉద్యానవనశాఖ అధికారి రమేశ్ అన్నారు. సోమవారం వర్గల్ మండలం తున్కిఖల్సా రైతువేదికలో మండలంలోని ఆయా క్లస్టర్ లెవల్ రైతుసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. రైతులు పాతపద్ధతులను అనుసరిస్తూనే, పంటమార్పిడితో నూతన సాగువిధానం నేర్చుకోవాలన్నారు. నేల స్వభావానికి అనుగుణంగా నూతన పద్ధతులు అనుసరించాలన్నారు. ఇజ్రాయిల్, జర్మనీ తరహా సాగువిధానం అమలులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారులు జలంధర్, ఏఈవోలు సునిత, భారతి, తేజస్వి పాల్గొన్నారు.

త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టును నింపుతాం

హుస్నాబాద్‌టౌన్, జూన్ 23: గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలో నీటితో నింపుతామని బీసీ సంక్షేమం, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులతో సోమవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టులో నీళ్లు నింపడం ద్వారా బోరు,బావుల్లో భూగర్భజలాలు పెరుగుతాయని, తద్వారా పంటలు పండుతాయన్నారు. హస్నాబాద్ ప్రాంతంలో ఆయిల్‌పామ్‌సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకు వ్యవసాయాధికారులు కృషిచేయాలని మంత్రి ఆదేశించారు. ఎరువులు అవసరం ఉన్నంత మేరకే కొనుగోలు చేయాలని, ఒకేసారి పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించాలన్నారు. రైతు భరోసా రాని రైతులు ఆందోళన చెందవద్దని, రాని వారికి పంటనమోదు చేసే క్రమంలో సహాయం అందించేందుకు కృషిచేస్తామన్నారు. రైతు భరోసా పెట్టుబడి ఇప్పటికే అందించామని, మిగిలిన రైతులకు సైతం వెయ్యికోట్లు జమచేస్తామని వివరించారు.

కోహెడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రాజిరెడ్డి

ఎన్నికైనవారిని సన్మానిస్తున్న నాయకులు

కోహెడ జూన్ 23: లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చెంచల్‌చెర్వుపల్లి గ్రామానికి చెందిన భీంరెడ్డి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా తూటి చంద్రారెడ్డి, డైరెక్టర్లు జనగాం మధుకర్‌రావు ఎన్నికయ్యారు. వీరిని సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్‌క్లబ్ నాయకులు పేర్యాల సుధాకర్‌రావు, దొమ్మాట జగన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మణ్, మంద సురేశ్, ముంజ మల్లికార్జున్, దాసరి లింగమూర్తి, కోహెడ ప్రసాద్‌రావు తదితరులు ఉన్నారు

నిరుపేద వైశ్యులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

మంత్రిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

సిద్దిపేట టౌన్, జూన్ 23: రాష్ట్ర కార్మికశాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌ను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడు ఐయిత రత్నాకర్, నవీన్‌కుమార్, లింగమూర్తి సోమవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో నిరుపేద వైశ్యులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను వైశ్యులకు అందిచాలని మంత్రికి విన్నవించారు.

కమనీయం సీతారాముల కల్యాణం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 23: మద్దూరు మండల కేంద్రంలో రామాలయం 35వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఆంజనేయశర్మ, తిరుపతయ్య సీతారాముల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

ప్రజావాణి దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

సిద్దిపేట అర్బన్, జూన్ 23: ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ వివరాలు శాఖల వారీగా సమీక్షించారు. ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ఆయా వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు ఒకవేళ సమస్యలు పరిష్కరించలేకపోతే ఆ వివరాలను అర్జీదారులకు స్పష్టంగా తెలపాలన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 186 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

సిద్దిపేట, జూన్ 23: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ కె. హైమావతి, విద్యాశాఖ అధికారులకు సూచించారు. సోమవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో బడిబాట, వేసవిలో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫాం పంపిణీ, పది ఫలితాలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. టీచర్లు సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు క్లిష్టమైన అంశాను సులువుగా అర్థమయ్యేలా బోధించాలన్నారు. విద్యార్థుల విషయంలో, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. డీఐఈవోలు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సమగ్రశిక్షణ కో ఆర్డినేటర్లు, ఎంఈవోలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన.. రేషన్ డీలర్లు

సిద్దిపేట, జూన్ 23 : సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా హైమావతి ఇటీవల బాధ్యతలు చేపట్టగా సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సమైక్యసంఘం తరపున సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మూడు నెలల రేషన్ పంపిణీపై వినియోగదారుల విషయంలో కలిగే ఇబ్బందులపై ఆరా తీశారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలో రేషన్ పంపిణీ 87% పూర్తిచేసినట్టు కలెక్టర్‌కు వివరించారు. తెలంగాణ రేషన్ డీలర్ల సమాఖ్య అధ్యక్షుడు రవీందర్, సెక్రటరీ గందె శ్రీనివాస్, నరసింహులు, డీలర్లు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న ఏసీపీ సదానందం

సిద్దిపేట టౌన్: విద్యార్థులతో సీఐ ఉపేందర్ మానహారం

మొక్క నాటుతున్న ఏసీపీ నర్సింహులు, తహసీల్దార్ శ్రవన్

హుస్నాబాద్‌టౌన్ జూన్ 23: యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు. మాదకద్రవ్యాలనియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ పవన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినిగించినా, సరఫరా చేసినా నేరంగా పరిగణించి కేసులు నమోదు చేస్తామన్నారు.

డ్రగ్స్‌ను తరిమేద్దాం

సిద్దిపేట టౌన్, జూన్ 22: డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం.. మంచి సమాజాన్ని భావితరాలకు అందిద్దామని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా సిటిజన్ స్కూల్ విద్యార్థులతో కలిసి నర్సాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి వేములవాడ కమాన్ వరకు ర్యాలీ నిర్వహించి మానహారం చేశారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకంతో కలిగే అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత దేశ భవిత అని సిద్దిపేట వన్‌టౌన్ ఎస్సై నవత అన్నారు. స్థానిక అంబిటాస్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిరోధక వారోత్సవాలు నిర్వహించగా ప్రిన్సిపాల్ డాక్టర్ సునిత హాజరై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

చెడు అలవాట్లకు బానిస కావొద్దు

కొండపాక (కుకునూరుపల్లి), జూన్ 23 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం ప్రభుత్వ పాఠశాలలో గజ్వేల్ షీటీమ్ బృందం ఆధ్వర్యంలో మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.

గంజాయి రహిత జిల్లా మార్చాలి

గజ్వేల్, జూన్ 23: మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థులతో కలిసి కళాశాల నుంచి చౌరస్తా వరకు ర్యాలీ తీసి మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై ఏసీపీ కె.నర్సింహులు అవగాహన కల్పించారు. అంతకు ముందు కళాశాలలో మొక్కలు నాటారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

కోహెడ జూన్ 23: యువత మత్తుకు దూరంగా ఉండాలని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోహెడ ఎస్సై అభిలాష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మత్తుపదర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్23: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. సోమవారం మద్దూరు పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఎస్సై మాట్లాడుతూ మానవ మనుగడకు వృక్షాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అంతకుముందు మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల్లో భాగంగా సలాఖపూర్ గ్రామంలో మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ నియంత్రణకు సహకరించాలని ఎస్సై కోరారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

గజ్వేల్, జూన్ 23: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ సీఐ ముత్యంరాజు హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో పలు దుకాణాలను తనిఖీ చేసి షాపు యజమానులకు హెచ్చరికలు జారీచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో సిగరెట్, బీడీ, గుట్కాలు అమ్మకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

కొమురవెల్లి, జూన్ 23: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం హుస్నాబాద్ షీటీమ్ ఆధ్వర్యంలో మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేత

బుక్కులు అందిస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్23: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సీఎస్ఆర్ ఫండ్స్‌తో శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ ద్వారా గ్రామానికి చెందిన తవిటి భూమయ్య విద్యార్థులకు నోట్‌బుక్కులు, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, 1,2వ తరగతి విద్యార్థులకు ఈవీఎస్ పాఠ్య పుస్తకాలు అందించారు. ఆదివారం పాఠశాలలో హెచ్ఎం బైరగోని హరిప్రసాద్ మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌బుక్కులు, పాఠ్యపుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. నిరుపేదల విద్యాభివృద్ధికి దాతల కృషి అభినందనీయమన్నారు. దాతల సహకారంతో గాగిళ్లాపూర్ పాఠశాలో కార్పోరేట్ స్థాయి సౌకర్యాలు సమకూరినట్లు తెలిపారు. విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసకొని విద్యలో రాణించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజీయా, ఏపీసీ చైర్మన్ గుంటిపల్లి కనకమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

మిరుదొడ్డి, జూన్ 23 : విద్యార్థులు లక్ష్యం దిశగా పయనించాలని తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు చిన్నప్పటి నుంచి చదవాలని అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యూకేషన్ ట్రస్టు అధినేత మాధవరెడ్డి అన్నారు. సోమవారం అల్వాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో యూనిఫామ్స్, నోట్‌బుక్స్ అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ దిలీప్, టీచర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'పల్లా' కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నాయకులతో మాట్లాడుతున్న 'పల్లా'

మద్దూరు(ధూళిమిట్ట) జూన్23: ఇటీవల ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మద్దూరు, ధూళిమిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా 'పల్లా' త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, నాయకులు పుట్ట వెంకట్రమణా రెడ్డి, బర్మ రాజమల్లయ్య బొల్లు చంద్రమౌళి, సుందరగిరి పరుశరాములు, నాంపల్లి చంద్రశేఖర్, ఊట్ల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

చేర్యాల: ఇటీవల గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరన్న, సీపీఎం జిల్లా నాయకుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో తదితరులు హైదరాబాద్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీసీ రోడ్డు నిర్మించాలని వినతి

గజ్వేల్, జూన్ 23: మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మంజూరైన సీసీ రోడ్డు పనులు త్వరగా చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో తొమ్మిది. పదోవార్డు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వర్షాలు కురుస్తుండడంతో మట్టిరోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని త్వరగా పనులు ప్రారంభించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్‌కర్ నర్సింగరావు, మనోహర్, రాములు, కిషన్, శ్రీనివాస్, మల్లారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీళ్లతో చెరువులు, కుంటలు నింపాలి

మాట్లాడుతున్న జంగిటి శ్రీనివాస్

చిన్నకోడూర్, జూన్ 22: వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళనలో చెందుతున్నారని, ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం నీళ్లతో చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరడంతో రైతులు అల్లాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కాళేశ్వరం నీళ్లతో చేరువులను నింపాలన్నారు. రైతుల సంక్షేమాన్ని వదిలి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. కాళేశ్వర ప్రదాతలు కేసీఆర్, హరీశ్ రావులపై విమర్శలు మానుకోవాలని హితువు పలికారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, పూసల కోనేటి మహేశ్, వేములవాడ చందు ఉన్నారు.

సిద్దిపేటలో ఒలింపిక్ డే రన్

డే రన్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

సిద్దిపేట, జూన్ 23 : సిద్దిపేట పట్టణంలో ఒలంపిక్ డే రన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల అధికారి జంగపల్లి వెంకట నర్సయ్య, సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం సంయుక్తంగా టార్చ్ వెలిగించి క్రీడల ప్రాముఖ్యతను, ఒలింపిక్ విశేషాలను వివరించారు. ఈ డే రన్‌కు జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు, క్రీడాశాఖ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సిద్దిపేట సీనియర్ క్రీడాకారులు సుమారు 300 మందికి పైగా హాజరయ్యారు. ఈ రన్ గ్రీన్ ఫీల్డ్ స్టేట్ నుంచి మొదలుకొని ముస్తాబాద్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రభుతో పాటు జిల్లా క్రీడా సంఘాలు బాధ్యులు రవీందర్ రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, సుజాత, సువర్ణ, మాలతి, ఉప్పలయ్య, వెంకటస్వామి, శ్రీకాంత్, భరత్, మల్లేశం, మడక కృష్ణ, బాపురెడ్డి, వాకర్స్ అసోసియేషన్, ఎన్‌సీసీ క్యాడర్స్, ప్రభుత్వపాఠశాలల విద్యార్థులు, స్టేడియం సిబ్బంది వెంకటగౌడ్, అర్జున్, సీనియర్ క్రీడాకారులు, పోలీసులు పాల్గొన్నారు.

బైరాన్‌పల్లి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్23: బైరాన్‌పల్లి వీరుల పోరాట స్ఫూర్తితో పీడిత ప్రజల పక్షాన సీపీఐ ప్రజా ఉద్యమాలు చేపడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సోమవారం మద్దూరు మండలకేంద్రంలో సీపీఐ మండలకార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన సీపీఐ 8వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. దేశంలో మోదీ ప్రభుత్వం దేశసంపదను కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్ముతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చిచంపుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నాయకులు కుడిక్యాల బాల్‌మోహన్, రామగళ్ల నరేశ్, నంగి కనకయ్య, మిట్టపల్లి సుధాకర్, బోడ కరుణాకర్, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు అధికారుల పాలన..

కొమురవెల్లి, జూన్ 23 : మండలంలోని ఐనాపూర్‌లో ఎన్నడు లేని విధంగా తాగునీటి కష్టాలు వచ్చినట్లు గ్రామస్తులు స్థానిక గ్రూప్‌లో పోస్టులు చేస్తున్నారు. కాగా ఐనాపూర్‌లో మైసమ్మగుడి వద్ద నివసిస్తున్న వారికి మూడు రోజులుగా మంచి నీళ్లు రావడం లేదని ఏ అధికారి పట్టించుకోవడం లేదని స్నానం చేసేందుకు తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు వెళ్లాల్సివస్తుంద ని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు సమస్య లు ఎవరికి చెప్పాలో తెలియడం లేదని, అసలు ఇది